# బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యం

- ఎమ్మెల్యే ఎస్.ఆర్ రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి
- పేటలో ఇంటింటి ప్రచారం
- గ్రామ గ్రామాన బీఆర్‌ఎస్ నాయకులు , కార్యకర్తల ముమ్మర ప్రచారం



దామరగిద్ద మండలం ముస్తాపేట్‌లో వృద్ధురాలిని ఓటు అడుగుతున్న బీఆర్‌ఎస్ కార్యకర్త లు



నారాయణపేట పట్టణంలో ప్రచారం చేస్తున స్వాతిరెడ్డి

నారాయణపేట, నవంబర్ 1: బీఆర్‌ఎస్ ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి సతీమణి స్వాతిరెడ్డి అన్నారు. బుధవారం పట్టణంలోని 12, 13 వార్డుల్లో ఆమె ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె గడ పగడపకు వెళ్లి బీఆర్‌ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను విరించారు. బీఆర్‌ఎస్ ద్వారానే అన్ని వర్గాలకు సముచిత స్థానం లభిస్తుందని కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ అనసూయ, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ జ్యోతి, కౌన్సిలర్ నారాయణమ్మ, సీనియర్ నాయకులు వెంకట్రాములు, కార్తీక్, కార్యకర్తలు పాల్గొన్నారు.

### అభివృద్ధిని చూసి ఓటెయ్యాలి

నారాయణపేట టౌన్, నవంబర్ 1: పట్టణంలో ఎమ్మెల్యే ఎస్.రాజేందర్‌రెడ్డి చేసిన అభివృద్ధిని చూసి కారు గుర్తుకు ఓటు వేయాలని బీఆర్‌ఎస్ నాయకులు అన్నారు. పట్టణంలోని 2, 6, 7, 8, 15, 18 తదితర వార్డుల్లో బీఆర్‌ఎస్ నాయకులు ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మ్యానిఫెస్టోను వివరిస్తూ ఎమ్మెల్యే రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు గురులింగం, అమీరుద్దీన్, మార్కెట్ కమిటీ మాజీ వైస్‌చైర్మన్ జగదీశ్, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షుడు శ్రీపాద్, సీనియర్ నాయకులు శివరాంరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, హన్మంత్‌రెడ్డి, చంద్రశేఖర్, సుభాశ్ తదితరులు పాల్గొన్నారు.

### భారీ మెజార్టీతో గెలిపించాలి

దామరగిద్ద, నవంబర్ 1: నియోజకవర్గం అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తున్న ఎమ్మెల్యే ఎస్ రాజేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్‌ఎస్ బూత్ కమిటీ సభ్యులు అన్నారు. బుధవారం వారు మండంల కేంద్రంతో పాటు విఠలాపూర్, ఉల్లిగుండం, ఎల్సాన్‌పల్లి, ఉడ్మల్‌గిద్ద, ముస్తాపేట్ గ్రామాల్లో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఉల్లిగుండం గ్రామంలో ఎంపీటీసీ కిషన్ రావు, విఠలాపూర్‌లో వైస్ ఎంపీపీ దామోదర్‌రెడ్డి అధ్వ ర్యంలో కార్యకర్తలు బీఆర్‌ఎస్ ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, అభివృద్ధిని వివరిస్తూ కారుగుర్తుకు ఓటేయాలని కోరారు. కార్యక్రమంలో సర్పంచులు, బీఆర్‌ఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



నారాయణపేట లో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

### ధన్వాడ మండలంలో..

ధన్వాడ, నవంబర్ 1 : బీఆర్ ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు కొనసాగేందుకు కారు గుర్తకు ఓటేసి ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డిని గెలిపించాలని మాజీ జెడ్పీటీసీ ఎం.వెంకట్‌రెడ్డి కోరారు. బుధవారం కిష్టాపూర్ గ్రామంలో ఆయన బీఆర్ ఎస్ నాయకులు, కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో బీఆర్ ఎస్ నాయకులు సునీల్‌రెడ్డి, ఆర్.వెంకట్‌రెడ్డి, గండి బాలరాజు, ఎంపీటీసీ కడపయ్య, నాయకులు బాల య్య, చేన్నకేశవరెడ్డి, రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

### కోయిలకొండలో..

కోయిలకొండ, నవంబర్ 1: మండలాన్ని అన్ని రం గాల్లో అభివృద్ధి చేస్తున్న రాజేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని జెడ్పీటీసీ విజయభాస్కర్‌రెడ్డి అన్నారు. బుధవారం మండల కేంద్రంతో పాటు ఖాజీపూర్, పారు పల్లి, ఆచార్యపూర్, ఇబ్రహీంనగర్, అభంగపట్నం, వింజమూరు, నల్లవెల్లి, కొతలాబాద్ తదితర గ్రామాల్లో నిర్వహించిన ప్రచారంలో ఆయన పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి సాధ్యమని కారుగుర్తుకు ఓటేసి బీఆర్‌ఎస్‌కు మరోసారి పట్టం కట్టాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్‌నాయకులు, కార్య కర్తలు పాల్గొన్నారు.

### కాంగ్రెస్ కొట్టుకుపోతది...

మరికల్, నవంబర్ 1: బీఆర్‌ఎస్ ప్రభంజనంలో కాంగ్రెస్ పార్టీ కొట్టుకు పోవడం ఖాయమని పెద్దచిం తకుంట సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, తీలేరు సింగిల్ విండో చైర్మన్ రాజేం దర్ గౌడ్ అన్నారు. బుధవారం మరికల్ మండలం పెద్దచిం తకుంటలో వారు కార్యకర్తలతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వా రు మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం పాటు పడుతున్న ఎమ్మెల్యే ఎస్.ఆర్‌రెడ్డికి ప్రతి పల్లెలో ప్రజలు నీరాజనం పడుతున్నార న్నారు. అలాగే మండల కేంద్రం లో బీఆర్‌ఎస్ కార్యాలయాన్ని పార్టీ నాయకులు ప్రారం భించారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యుడు మల్లేశ్, నాయకులు అలంపూర్ శ్రీనివాసులు, కార్య కర్తలు తదితరులు పాల్గొన్నారు.



మరికల్ మండలం పెద్ద చింతకుంటలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు



ధన్వాడ మండలం కిష్టాపూర్‌లో...



కోయిలకొండ మండలం ఖాజీపూర్‌లో..

## ప్రచారాలను చిత్రీకరించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ శ్రీహర్ష

నారాయణపేట టౌన్, నవంబర్ 1: వీవీటీ టీంలు ఎప్పటికప్పుడు రాజకీయ పార్టీల ప్రచారాలను చిత్రీకరించాలని కలెక్టర్ శ్రీహర్ష అన్నారు. బుధవారం కలెక్టర్ కార్యాలయంలో స్టాటిస్టిక్, వీవీటీ టీంలతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఇప్పటి వరకు రాజకీయ పార్టీల సభలు, సమావేశాల కోసం 37 దరఖాస్తులు వచ్చినట్లు చెప్పారు. గురువారం ఎన్నికల వ్యయపరిశీలకుడు జిల్లాకు వస్తున్నట్లు తెలిపారు. సమావేశంలో ఎస్‌డీసీ రాజేందర్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## విధుల్లో అప్రమత్తంగా ఉండాలి

- ఎస్పీ యోగేశ్ గౌతమ్

కోస్గి, నవంబర్ 1 : విధుల్లో అప్రమత్తంగా ఉండాలని ఎస్పీ యోగేశ్‌గౌతం సిబ్బందిని ఆదేశించారు. బుధవారం ఆయన మం డలంలోని సంపల్లి వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును తనిఖీ చేశారు. ఈ సందర్భంగా మట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు తగిన చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఓటర్లను ప్రలోభాలకు గురి చేసే నగదు, మద్యం, ఆతర విలువైన వస్తువులు రవాణ జరగకుండా చెక్‌పోస్టుల దగ్గర ప్రతి వాహనా న్ని క్షుణంగా తనిఖీ చేయాలని సూచించారు. ఆనంతరం కోస్గి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. కార్యక్రమంలో డీఎస్పీ సత్యనారాయ ణ, సీఐ జనార్ధన్, ఎస్సైలు శ్రీనివాసులు, నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే ‘పట్నం’ను భారీ మెజార్టీతో గెలిపించాలి



ముశ్రీఫాలో ప్రచారం చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

కోస్గి, నవంబర్ 1 : కారు గుర్తుకు ఓటేసి ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని బీఆర్ ఎస్ నాయ కులు అన్నారు. బుధవారం మండలం లోని ముశ్రీఫాలో ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఆర్ ఎస్ మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించారు. కార్యక్రమంలో నాయకులు సాయిలు, మహిపాల్, భీములు, శ్రీకాంత్, మొగులప్ప, నరసర్సప్ప, గుండప్ప, గోవింద్, ఎండా ముస్తఫా తదితరులు పాల్గొన్నారు.

### ఆలోచించి ఓటెయ్యాలి

వృద్ధులు ఆలోచించి ఓటేయాలని బీఆర్‌ఏస్ నాయకులు వెంకట్‌నర్సింహులు, కోనేర్ సాయిలు అన్నారు. బుధవారం మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వృద్ధులకు అందజేసే పింఛన్ గురించి వివరించారు. కార్యక్రమంలో బీఆర్‌ఏస్ నాయకులు ప్రకాశ్ శ్రీను, వెంకట్‌రాములు పాల్గొన్నారు.

## ఎంపీపై దాడి చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలి

కోయిలకొండ, నవంబర్ 1: దుబ్బాక బీఆర్‌ఎస్ అభ్యర్థి ఎంపీ కొత్త ప్రభాకర్‌రెడ్డిపై దాడి చేసిన దుండగుడిని కఠినంగా శిక్షించాలని బీఆర్‌ఎస్ మండల నాయకులు బుధవారం తాసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు కృష్ణయ్య మాట్లాడుతూ పదేండ్ల బీఆర్‌ఎస్ పాలనలో ఇలాంటి ఘటనలు జరుగలేదని రాజకీయంగా ఎదుర్కోవడం చేతకాని ప్రతిపక్ష పార్టీలు దాడులు చేయడం హేయమైన చర్య అన్నారు. దాడిని తీవ్రంగా ఖండిస్తున్నమన్నారు. కార్య క్రమంలో సింగిల్‌విండో చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి, కోఅప్షన్ సభ్యుడు ఖాజా, నాయకులు భీంరెడ్డి, రాజవర్ధన్‌రెడ్డి, సయ్యద్ శమీం, రాజ్‌కుమార్, బుచ్చిరెడ్డి, రాజు, జావేద్, కుర్మయ్య, అంజి, విక్రమ్ పాల్గొన్నారు.